నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

సంపుటి (Volume): 14
సంచిక (Issue): 230
వెల (Price) రూ.6.50
పేజీలు: 14+4
Pages: 14+4

శనివారం SATURDAY 25.1.2025 | హైదరాబాద్ HYDERABAD

శనివారం, సూర్యోదయం: 6-49, సూర్యాస్తమయం: 6-07. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం హేమంత రుతువు పుష్య మాసం కృష్ణ పక్షం తిథి: ఏకాదశి రాత్రి 8-32 వరకు. నక్షత్రం: అనురాధ ఉదయం 7-07 వరకు, తదుపరి జ్యేష్ఠ. వర్జ్యం: పగలు 1-01 నుంచి పగలు 2-42 వరకు. రాహుకాలం: ఉదయం 9-39 నుంచి ఉదయం 11-03 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 6-50 నుంచి ఉదయం 8-20 వరకు. అమృతకాలం: రాత్రి 11-09 నుంచి రాత్రి 12-50 వరకు.



కాంగ్రెస్ ఏలుబడిలో సాగు కూలబడింది. రైతు ఆత్మహత్యల రుతువు రాష్ట్రాన్ని కమ్ముకున్నది. రోజుకో చోట అన్నదాత ఆత్మహత్య చేసుకుంటున్నడు. ప్రభుత్వం వచ్చినంక ప్రాణం తీసుకున్న రైతుల సంఖ్య 409కి చేరింది. ఇదీ ఇప్పుడు తెలంగాణ.

నిన్నటిదాకా దేశానికి అన్నంగిన్నె!
నేడు పురుగుమందు డబ్బా!

ముఖ్యమంత్రి, మంత్రులు దేశ, విదేశీ టూర్లలో బిజీగా ఉంటే.. కూలబడిన సాగుబడిని పట్టించుకునేనాథుడేడి? వ్యథాభరిత రైతుకుటుంబాలకు భరోసా ఇచ్చే దిక్కేది? కాడి వదలేసిన సర్కారు బాధ్యతను బీఆర్ఎస్ భుజానికెత్తుకున్నది. అన్నదాతకు ఆదెరువుగా నిలబడుతున్నది. ఆత్మస్థైర్యం నింపేందుకు ప్రయత్నిస్తున్నది. ఆత్మహత్యలొద్దని అభ్యర్థిస్తున్నది.

సాగు సంక్షోభాన్ని సమగ్రంగా అధ్యయనం చేసేందుకు నిరంజన్‌రెడ్డి నాయకత్వంలో బీఆర్ఎస్ ఏర్పాటు చేసిన రైతు కమిటీ క్షేత్ర పర్యటన చేపట్టింది. ఆదిలాబాద్ విన్నది. గుండెచెదిరిన రైతు కుటుంబాలకు బీఆర్ఎస్ అండగా నిలిచింది. ఆర్థికంగానూ ఆదుకున్నది. ఆ కమిటీలో కేసీఆర్ కమిట్‌మెంట్‌ను చూస్తున్నారు రైతులు. నాడూ, నేడూ ఏనాడైనా కేసీఆర్ ఆలోచనంతా తమకోసమేనని నమ్ముతున్నారు బాధితులు.

మరి, ప్రభుత్వం ఏంచేస్తున్నది?
రైతును వదిలి.. ఎగవేతల్ని తలపోస్తున్నది!

బేల మండలంలోని రేణిగుంట గ్రామంలో ఇటీవల పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న దేవరావ్ జాదవ్ కుటుంబ సభ్యులకు రూ.లక్ష అందజేస్తున్న మాజీ మంత్రి జోగు రామన్న, నేతలు

ఇప్పటికి రాలిన మట్టిపూలు 409

అప్పులు తీర్చలేక వనపర్తి జిల్లాలో మరో రైతు ఆత్మహత్య

దుక్కుల్లో దుఃఖం

- కాంగ్రెస్ ఏలుబడిలో కూలబడిన సాగు
- దగా పడ్డామని తల్లడిల్లుతున్న రైతులు
- 2 లక్షల్లోపు రుణమున్నా మాఫీ కాలేదు
- అప్పుల బాధతోనే పానం తీసుకున్నరు
- కన్నీటిపర్యంతమైన రైతు కుటుంబాలు
- రాష్ట్రంలో సాగు సంక్షోభంపై బీఆర్ఎస్ క్షేత్రస్థాయి అధ్యయనం ప్రారంభం
- ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించిన నిరంజన్‌రెడ్డి నేతృత్వంలోని కమిటీ
- తరలివచ్చి బాధలు చెప్పుకున్న రైతులు
- వారికి భరోసా ఇచ్చిన బీఆర్ఎస్ నేతలు

గుండె చెదిరిన రైతుకు బీఆర్ఎస్ అండ

మంచిర్యాల, జనవరి 24 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): నిన్నటి దాకా దేశానికే అన్నపూర్ణగా మారామంటూ సగర్వంగా చాటుకున్న తెలంగాణ అన్నదాత నేడు దుఃఖిస్తున్నాడు. కేసీఆర్ హయాంలో ప్రతి సీజన్‌లో రంచన్‌గా అందిన రైతుబంధు నిలిచిపోవడం, తాము ఆశించినవిధంగా రూ.2 లక్షల రుణమాఫీ కాకపోవడం రైతన్నను కుంగదీస్తున్నది. సాయం మాట దేవుడెరుగు కనీసం తమను ఓదార్చే వారే కరువయ్యారన్న వేదన వారిని మరింత కలవరపెడుతున్నది. రైతు ఆత్మహత్యలపై అధ్యయనం చేసేందుకు బీఆర్ఎస్ ఏర్పాటు చేసిన అధ్యయన కమిటీ తొలిరోజు పర్యటనలో ఇదే దృశ్యం ఆవిష్కృతమైంది. కమిటీ పర్యటించిన గ్రామాల్లో రైతులు స్వచ్ఛందంగా తరలివచ్చి కమిటీ సభ్యుల ముందు తమ ›2వ పేజీలో

రైతన్నా.. ధైర్యం కోల్పోవద్దు

400 రోజుల్లో 409 మంది ఆత్మహత్యలా?
మార్పు, ప్రజాపాలన.. అంటే ఇలాగేనా?
2 లక్షల రుణమాఫీ చేస్తే.. రూ.1.96 లక్షలు అప్పున్న దేవ్‌రావ్ ఎందుకు చనిపోయిండు?
అన్నదాతలకు భరోసా ఇచ్చే నాథుడే లేడా? ›2
రైతు అధ్యయన కమిటీ చైర్మన్ నిరంజన్‌రెడ్డి ఆత్మహత్మ చేసుకున్న రైతులు ఆడె గజానంద్, జాదవ్ దేవ్‌రావ్ కుటుంబాలకు ఆర్థికసాయం

కన్నీటి గోస..మేమున్నామని భరోసా

ఆదిలాబాద్ అన్నదాతకు ఆదెరువుగా..



ఆదిలాబాద్ రూరల్ మండలం రామాయి గ్రామంలో మిర్చి పంటను పరిశీలిస్తున్న అధ్యయన కమిటీ వైర్మన్ నిరంజన్‌రెడ్డి, సభ్యులు జోగు రామన్న, సత్యవతి రాథోడ్, పువ్వాడ అజయ్, కోటిరెడ్డి, యాదవరెడ్డి, బాజిరెడ్డి గోవర్ధన్, రసమయి బాలకిషన్, అంజయ్య యాదవ్ తదితరులు

కుప్ప 'కూలి'న రైతు బతుకు!

- కాంగ్రెస్ పాలనలో నర్సింహులు బలవన్మరణం
- తన పాలంలోనే పురుగులమందు తాగిన రైతు
- ఆయన మరణంతో రోడ్డునపడిన కుటుంబం ›3
- కూలిపనులు చేసుకుంటున్న భార్య, కూతురు
- కేసీఆర్ రైతుబీమా తప్ప కాంగ్రెస్ ఏమీ ఇయ్యలే
- ఏడాదిసంది ఎదురుచూస్తనే ఉన్నం: ఈర పద్మ

కేసీఆర్ సోదరి కన్నుమూత

అనారోగ్యంతో చీటి సకలమ్మ మృతి ›2

రేషన్‌కార్డులు ఎందుకు రాలేవని నిజామాబాద్ జిల్లా గూపన్‌పల్లిలో అధికారులపై ఆగ్రహం వ్యక్తంచేస్తున్న స్థానికులు

గ్రామసభ..రసాభాస

- ఊరూరా పోలీసు పహారాలోనే గ్రామసభలు
- పథకాల జాబితాల్లో పేర్లు లేవని జనం గగ్గోలు
- రెండు చోట్ల సెల్‌టవర్ ఎక్కి యువకుల నిరసన
- కార్పొరేషన్ చైర్మన్‌కు ఇల్లు.. మరొకరికి రేషన్‌కార్డు
- జగిత్యాలలో మాజీ సర్పంచ్ ఆత్మహత్యాయత్నం

సభల్లో నిలదీస్తే చెట్టుకు కట్టేసి కొడ్తం

కాంగ్రెస్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి బెదిరింపు
వరంగల్‌లో బీఆర్ఎస్ కార్యకర్తలపై కాంగ్రెస్ దాడి
ఎమ్మెల్యేలు ఐలయ్య, సామేల్‌పై ప్రజాగ్రహం ›6
అర్హుల జాబితాలో పేర్లు ఎందుకు లేవని నిలదీత

మేడిగడ్డ పునరుద్ధరణ సాధ్యమే

తేల్చిచెప్పిన ఎల్‌అండ్‌టీ ప్రతినిధులు.. కాళేశ్వరం కమిషన్ ఎదుట నివేదన
బరాజ్‌పై కాంగ్రెస్ సాగించిన దుష్ప్రచారం పటాపంచలు ›3

జల దోపిడీపై ఎందుకీ మౌనం?

- చంద్రబాబుకు రేవంత్ గురుదక్షిణ చెల్లిస్తున్నరా? ›12
- తెలంగాణ ప్రాజెక్టులకు నీటి కేటాయింపుల పెండింగ్‌పై సీఎం ఎందుకు మాట్లాడరు?
- ఏపీ, కర్ణాటక అక్రమ ప్రాజెక్టులు కడుతున్నా కేంద్ర సంస్థలకు ఎందుకు లేఖలు రాయరు?
- గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుకు నిధులివ్వాలని ఆర్థికమంత్రి నిర్మలకు బాబు రెండు లేఖలు రాశారు
- మన ప్రభుత్వం, అడ్వయిజర్లు ఏంచేస్తున్నరు: హరీశ్

కామన్‌సెన్స్ ఉందా?

వాటీజ్ దిస్.. నువ్వేం చేస్తున్నవ్? ›7
కలెక్టర్‌పై నోరుపారేసుకున్న పొంగులేటి
అధికారుల ముందే మంత్రి ఆగ్రహం